# లోకానుభవం

మే నాలుగో తేదీనాటి ప్రశాంతప్రభాతం. రామకృష్ణ కాఫీ ఫలహారశాల నుంచి తృప్తిగా తిరిగి వస్తూ ౫, ౬, రోజుల బట్టి తను పడుతున్న అవస్థలని తల్చుకుంటున్నాడు.

రామకృష్ణది అసలు విజయనగరం కాదు. దగ్గర్లోనే ఒక పల్లెటూరు. తల్లి హితోపదేశంవల్ల విజయనగరంలో మేస్టరీ చేస్తున్నాడు. అతని కావృత్తి యిష్టం లేక పోవడమేగాక, దాన్ని నిర్వహించగల సమర్థత కూడా లేదు. కంచుకాగడా పెట్టి వెదికినా జ్ఞానం అన్నది కనిపించని కళాశాలా విద్యార్థులందరిలాగే ఇతనుకూడా నోట్సులు వల్లించి ఒక డిగ్రీతో ప్రపంచంలో పడ్డాడని నా అభిప్రాయంకాదు. అతను చదివిన చదువుకి ఆచార్యులే ఆశ్చర్యానందాలలో మునిగిపోయేవారు. కాగా, అతన్ని ఉపాధ్యాయవృత్తికి అనర్హుడిగా చేసినది అతని సిగ్గు; ఎదుటివ్యక్తి ముఖంలోనికి చూసి మాట్లాడలేకపోవడం. అయినా అనర్హులెంతోమంది ఎన్నో ఉద్యోగాలు చేస్తున్నట్టే రామకృష్ణకూడా పాఠాలుచెప్పడానికి సంసిద్ధుడయేడు.

శిష్యప్రసాదితాలైన 'ఆడారి రామకృష్ణ' (Gulish R.K.) మొదలయినబిరుదులనిగాని, ఆడపిల్లలు ముఖాలు తిప్పుగుని నవ్వే ముసిముసి నవ్వులనిగాని లెక్క చెయ్యక పదినెలల పాటు తన ఉద్యోగజీవితం గడిపేడు రామకృష్ణ. కాని ఈ అయిదారు రోజులలోనూ తను పడుతున్న అవస్థలని తలచుకుంటే నలభైమంది కుర్రాళ్ళముందు మాట్లాడడమే తేలిక అనిపిస్తోంది.

సంవత్సరాంత పరీక్షలు అయి రామకృష్ణ వంతుకి అయిదోఫారం లెక్కల పేపర్లు వచ్చేయి. అవే అతనిని ఈ అయిదారు రోజులనుంచి చిక్కులుపాలు చేస్తున్నాయి.

ఉపాధ్యాయుడి జీవితంలో వసంతాలయినా, గ్రీష్మాలయినా కుర్రవాళ్ళ సమాధాన పత్రాలు అతని చేతిలో వున్న ఆ నాల్గురోజులే. ఆ రోజులలో అతని యిల్లు ఒక దేవాలయం అవుతుంది. అతను సాక్షాత్తు దేవుడంతటివాడవుతాడు. మార్కులు తక్కువ వచ్చే పిల్లలూ, వారి బంధువులూ, ఈ దేవరభక్తులు అవుతారు. వారు తెచ్చే 'కానుక' లవి పరిగ్రహించి, మార్కులు అనుగ్రహించే మేస్టరు నిజంగా దేవుడే. తద్వ్యతిరేకమయిన పనిచేసేడా, ఆ దేవుడు 'లందగొండి'గా చెలామణీ అవుతాడు

ఇందుకు రామకృష్ణే ఒక చక్కని ఉదాహరణ.

రామకృష్ణ కాలేజిలో ఉన్నపుడు తోటి విద్యార్థులతనిని మంచి ఉన్నతభావాలున్న వాడని గౌరవించేవారు. కాని యిప్పటి పరిస్థితి వేరు. అతని గదికివచ్చి, కొంతసేపు అతనిని పొగిడి, తెచ్చిన వేవో సమర్పించుకుని, 'మా వాడికి కొంచెం లెక్కలే డౌటుగావుంది మిగతా వన్నీ ఫస్టుగా రాసేడు లెండి మీరు ఇందులో ఏదో సర్దుబాటు చేసీయాలి' అని అసలువిషయం చెప్పి, కార్యం విఫలంకాగా బుర్రమీద కొంగు వేసుకొని పోతూపోతూ 'ఆ రామకృష్ణ మేస్టరుకి ఎంతొళ్ళ అనుకున్నారు!' అని ప్రచారం చేసైనా తృప్తిపడతారు కొందరు పెద్దమనుషులు. ఇక పిన్నలు

## రుద్రాభట్ల నరసింగరావు

కూడా వారిని అనుసరిస్తారని వేరే చెప్పనక్కరేదేమో. ఇది రామకృష్ణకి దుర్భరమైన గ్రీష్మం. ఇదే సమయంలో వసంతాన్ననుభవిస్తున్న మేస్టర్లూ ఉన్నారు. వారు రామకృష్ణవైపు చూసి ఒక చిరునవ్వు నవ్వుతారు—'ఇంత లోకానుభవం లేకపోతే ఎలాగోయి?'—అన్నట్టుగా.

ఇప్పుడు కాఫీ క్లబ్బునుంచి వస్తున్న రామకృష్ణ ఆలోచిస్తున్నది ఈ విషయాలే. నిన్న అతనిదర్శనానికి వచ్చిన ఆఖరి వ్యక్తి గొప్ప ధనవంతుడు. 'ఛాంబర్సు ట్వెంటియత్ సెంచరీ డిక్షనరీ', ఒక పార్కరు పెన్నూ, ఒక నీలిపొడిఉంగరం-ఇవీ అతను పట్టుకొచ్చిన కానుకలు ఆయన కూతురిపేరు ఎస్. రాజమణిట. పిల్ల చాలా తెలివయినదీ, అన్ని పేపర్లలోనూ మంచిమార్కులు తెచ్చుకోగలిగేదీనూ. కాని దురదృష్టవశాత్తు లెక్కలపేపరునాడే ఆమెకి విపరీతమైన చెవిపోటువచ్చి పేపరు పాడుచేసింది కాబట్టి అందులో మార్కులు సర్దమని ఆ తండ్రి కోరిక. అమ్మాయికి ఏమంత పెద్దవయసు రాలేదు; ఈ యేడు కాకపోతే మళ్ళీయేడు పాసవుతుందని అతను ఊరుకునేవాడే. కాని అమ్మాయి జీవితంలో అతిముఖ్యమైన కార్యం ఒకటి పది పదిహేను రోజులలో జరగబోతూంది అలాటప్పుడు పరీక్ష తప్పినట్టు తెలిస్తే ఉత్సాహంఅంతా పోతుందని భయపడి అతను అలా కోరేడు.

నిన్న యెలాగో ఆయనని వదుల్చుకున్నాడు. రాత్రి ఆ రాజమణి పేపరు, దిద్దేడు వచ్చినమార్కు బండిసున్న ఆయనకి మతిపోయి మార్కులు సర్దమన్నాడా? సున్నాని ఎంత, ఎలాసర్దినా సున్నాయే గదా!

గది సమీపిస్తున్న రామకృష్ణ తనగది ముందు నిన్నటి నల్లకారు ఉండడం చూసి 'మళ్ళీ వచ్చేడురా దేవుడా' అని విసుగుకున్నాడు. ఆ గ్లాసోబట్టల వెనకనుంచి రివ్వున వీచే గాలి కెగిరే పువ్వుల పరికిణీని చూసి గతుక్కుమన్నాడు రామకృష్ణ. మరి రెండడుగులు ముందుకు వేయగానే, అస్తమయ సూర్యుడి అందాన్ని ధిక్కరించే ఆవాణీ, నిర్మేఘ వసంతాకాశాన్ని మరపించే ఆ నీలపు బ్లౌజూకూడా కనిపించేయి. ఆ అమ్మాయిచేతిలో ఒక పెద్దపుస్తకం—నిన్న ఆయనతెచ్చిన డిక్షనరీయే అయుంటుంది—ఉంది.

ఎలాగో రామకృష్ణ ఆ పెద్దమనిషి నమస్కారానికి ప్రతి నమస్కారం చేసి, ఇద్దరినీ లోపలికి తీసుగువెళ్లి చెరోకుర్చీ చూపించి తానోకుర్చీలో చతికిలబడ్డాడు.

ఆయన పేరు జగన్నాథరావు 'నిన్న ఎంత చెప్పినా ప్రెజెంట్స్ పుచ్చుగున్నారు కాదు. కాని అమ్మాయి వొదుల్తుందా. ఇవేళ అదే స్వయంగా ఇస్తుంది. మీరు అభ్యంతరం చెప్పలేరు.' అన్నాడాయన నవ్వుతూ.

ఆమాట అక్షరాలా నిజం. రామకృష్ణ ముందున్న స్టూలు మీద డిక్షనరీని ఉంచి దానిమీద బ్లౌజున్న పెన్ను తీసి పదిలంగా పెట్టింది. నిన్న ఆ తండ్రి గ్రహాన్ని వదిలించుకునే టప్పటికే రామకృష్ణ తాతలు దిగివచ్చేరు. కాని ఇప్పుడు ఆ మృదుహస్తాలవైపు చూసే ధైర్యమైనా లేని అతను దీనంగా జగన్నాధరావు వైపు చూసేడు. ఆయన సగర్వంగా కూతురి వైపు చూస్తూ, జేబులోనుంచి టిస్యూ పేపర్లో చుట్టి ఉన్న ఉంగరాన్ని తీసి ఆమెకి ఇచ్చేడు. ఆమె దాన్ని చిరునవ్వుతో డిక్ష

కడీమీదే పెట్టింది.

జగన్నాథరావు నిన్నటి కథే మళ్ళీ చెప్పి యిలా అన్నాడు 'అందులో అమ్మాయి ఓ తెలివైనపని చేసింది. పార్టుటూ పేపరు ఖాళీగా వదిలేసింది. పార్టువన్‌లో కూడా ఓ తెల్లకాగితం అట్టే పెట్టింది'.

రామకృష్ణకి విషయం బోధపడి గుండె దడదడలాడింది తను ఇంతవరకూ ఒక్కమాటైనా ఆడనందుకు 'నేనింత మూగి వెధవని అయానేమిటి చెప్మా?' అని తిట్టుకున్నాడు. కొద్దిసేపు ఆయన చెప్పే దేమీ అతనికి వినిపించలేదు కాని 'ఆ టేబుల్ మీద పేపరిలా పట్రామ్మా. మేస్టరుగారు నీ పేపరు తీసిస్తారు. ఇక్కడే రాసేద్దువు గాని' అన్న మాటలతో ఉలికిపడి లేచేడు

'క్షమించాలి'

తండ్రీ కూతుళ్ళిద్దరూ తెల్లబోయి చూసేరు.

'ఈ పని నా వల్ల కాదు.' అని కంపిత స్వరంతో అన్నాడు రామకృష్ణ.

ఆ అమ్మాయి అతని దీనవదనం చూసి ఏమనుకుందో గాని చప్పున తండ్రితో అంది 'నాన్నారూ, ఇప్పుడు మనం మేస్టారిని ఇబ్బంది పెట్టడం మంచిది కాదు ఇంటికి వెళ్ళిపోదాం పదండి'

పుత్రికా వాక్యపరిపాలకుడిలా కనిపిస్తున్న ఆ తండ్రి రామకృష్ణతో 'సరే మీ యిష్టం' అని మాత్రం పలికి 'మరి సెలవు' అని లేచేడు.

రామకృష్ణ డిక్షనరీని దానిమీదున్న పెన్నూ ఉంగరాలతో సహా అలాగే ఎత్తి పట్టుకుని 'వీటిని తిరిగి–' అనబోయేడు.

ఆయన నవ్వి 'ఎంతమాట మేస్టారూ. వీటిని మీకు ప్రెజెంట్ చెయ్యడంలో మాకు వేరే ఉద్దేశం లేదు కేవలం అమ్మాయి కోరిక. అంతే, ఇది మీకు ధర్మం కాదు' అని కూతురితోసహా కారెక్కి మరోసారి నమస్కారం చేసేరు.

ఈ వ్యవహారాన్ని ఇంత సులభంగా పరిష్కరించిన ఆ అమ్మాయికి రామకృష్ణ మనస్సులోనే సహస్రవందనా లర్పించేడు. కాని అతనికి వెంటనే జాలివేసింది. బహుశా కూతురిపరించి జగన్నాథరావు చెప్పినదంతా నిజమేనేమో. తనని అంతత్వరలో అంత నేర్పుగా చిక్కునుంచి తప్పించగలిగిన ఆమెకి చదువులో తెలివితేటలు తక్కువవుతాయా? నేర్పు మాటకేం? ఆమె అందమో? తను విసిరిన రెండు మూడు దొంగచూపులలోనే తనని ముగ్ధుడిని చేసిందే ఆమె అందం! పెద్దకళ్లు! చిన్నిముక్కు! గుండ్రనిముఖం! బ్రహ్మ మున్ముందుగు ఆమెకి లెక్కలలో గాబోయే మార్కుని దృష్టిలో పెట్టుకుని ఆమె ముఖాకారాన్ని తయారు చేసేడా అనిపించింది రామకృష్ణకి. పాపం, ఆమె ఎంత చిన్నబుచ్చుకుంటుందో.

అయినా తను ఇక్కడుంటే లాభం లేదు. ఎవరో ఒకరు బాధపెడుతూనే ఉంటారు పేపర్లు పట్టుకుని స్వగ్రామం పోతే ప్రశాంతంగా ఉంటుంది మళ్లీ వాటిని దిద్దియివ్వవలసిన నాటికి ఈ దిక్కుమాలిన పట్నం రావచ్చుననుకున్నాడు అనుకోవడమే తడవుగా పెట్టె సర్ద నారంభించేడు.

* * *

శేషగిరి మంచంమీద పడుకుని గొల్లుతూ అరుస్తున్నాడు: 'అక్కయ్యాయ్, ఎంతకీ కాఫీ పట్రావేంటే?'

'వస్తున్నానుండరా మరీ.' వంటింట్లోంచి కామేశ్వరమ్మ కంఠం వినవచ్చింది

శేషగిరి ఆవలించి చిటికెలువేస్తూ లెక్కపెట్టడం ప్రారంభించేడు 'తొంభయితొమ్మిదీ, నూరూ అక్కయ్యా.'

'ఏం గోల్రా నాయనా నీ పెళ్ళాం ఎలా వేగుతుందో గాని' అంటూ కామేశ్వరమ్మ వచ్చి మంచం పక్కనున్న స్టూలుమీద కాఫీ పెట్టింది

'మీబావ మళ్లీ లెక్కలమేస్టరి దగ్గరికి వెళ్లేరురా. కాని పని జరిపించుకొస్తారన్న నమ్మకం నాకు లేదు'

'ఏం, బావ ఎంతపట్టుకెళ్ళేడు?' అని లేచి కూర్చున్నాడు శేషగిరి

'రొక్కం కాదురా. ఓడిక్షనరీ, ఓమాంఛి పెన్నూ, తర్వాత ఉంగరం, అంతా కలిపి ఓ డెబ్భయిరూ—'

కాఫీకప్పు నందుకోబోయిన శేషగిరి చెయ్యి ఎలక్ట్రిక్ షాక్ తగిలినట్టు వెనక్కి వచ్చేసింది 'ఏమిటే! డెభ్భయిరూపాయిలే! నాలుమార్కులు వర్దిపెట్టడానికి లంచం డెభ్భయ్యే!!!' అసలే పెద్దవైనకళ్లని కోడిగుడ్డంతలేసి చేసి అన్నాడు

కామేశ్వరమ్మ తమ్ముడి అకారణ ఆవేశాలకి అలవాటుపడినదే గనుక ఏమీ జవాబివ్వక తన గదిలోనికి వెళ్లింది. ఇనుపబీరువా తెరిచి ౭ పదిరూపాయల నోట్లు లెక్కపెట్టి తెచ్చి తమ్ముడి మంచంమీద పెట్టింది.

'ఇవెందుకు?' అన్నాడు శేషగిరి ఆశ్చర్యంగా.

'చెప్పలేదూ. ఆ మేస్టరు మార్కులు వేస్తాడని నాకు నమ్మకం లేదు. అతనో మొండిఘటంట. నువ్వు హెడ్మేష్టర్ని కలుసుకోవాలి'

'ఏమిటేమిటి? డెభ్భయికి లొంగడూ?! ఏదేనా బావ అమాయకత్వాన్నిబట్టి ప్రతి చవటా బిర్రబిగుస్తాడు. చూడు, నేనీ ఏత్తైతోటే హెడ్మేష్టరూ నాడితలలోని జేజెమ్మనికూడా లొంగదీయకపోతే' అన్నాడు శేషగిరి పద్మవ్యూహాన్ని చొరబోయిన అభిమన్యుడిలాగ నిలబడి.


'ముందు కాఫీతాగు, చల్లారిపోతుంది' నవ్వుతూ అంది అక్క.

కొంచెం సిగ్గుపడి కాఫీకప్పు పెదిమలకి అందించేడు శేషగిరి.

'ఒరేయి నువ్విప్పుడే హెడ్మేష్టరుగారింటికి వెళ్లి ఓ అరగంటలో తిరిగొచ్చేయాలి. మీ బావతో మాత్రం చెప్పకుమీ. నీకు పుణ్యం ఉంటుంది. ఆయన కందరికాళ్లూ పట్టుకోడం యిష్టం లేదు.' కామేశ్వరమ్మ రహస్యంగా చెప్పింది.

బయట కారు హారన్ మోగింది.

'అలాగేలే. బావ వొచ్చినట్టుంది.'

# ★ లోకానుభవం ★

అంటూ కాఫీ పూర్తిచేసి హాలులోనికి నడిచేడు శేషగిరి.

ఇంతలో జగన్నాథరావూ, ఆయన వెనుకనే రాజమణి హాలులోనికి ప్రవేశించేరు. ఆయన ఒకకుర్చీలో బరువుగా కూర్చున్నాడు. రాజమణి సరాసరి తన గదిలోనికి వెళ్లిపోయింది

"ఏంబావా కాయా, పండా?" అన్నాడు శేషగిరి తానొక కుర్చీలో కూర్చుంటూ

"కాయేనోయ్, పచ్చికాయ" అన్నాడు జగన్నాథరావు నీరసంగా నవ్వి

"మరా పోస్టువు లేవి?" ఆత్రుతగా ప్రశ్నించేడు శేషగిరి.

"ఆయనకి ప్రెజెంట్ చేసేసేను" నిర్లక్ష్యంగా ఉంది జవాబు.

"ఏవిఁటీ? మా రుక్కా లు వెయ్యాక పోయినా?!"

"ఊఁ"

"ఏవిఁటేవిఁటీ?? అంత డబ్బూ గంగపాలే?!"

జగన్నాథరావుకొంచెం విసుక్కున్నాడు. "పోనీవోయ్ వెధవ డబ్బు. పిల్ల పరీక్షే పోగా లేనిది డబ్బెందుకూ?"

శేషగిరి నొచ్చుకున్నాడు. "సరే, మీ యిష్టం. పిల్లా జెల్లాకోసం ప్రతివాడూ కడుపుకి తిండికూడా మానుకుని వాళ్ళ కి నిరవాకంకోసం పడి చస్తున్నాడు. మిమ్మల్ని అలా చెయ్యమని కొంగు నే చెప్పేది. కాని వృథాగా పోస్తే ఆగోల నాకెందుకు? అన్నట్టు అక్కయ్యా, నేనలా వెళ్లొస్తాను మరి మీరిలా కూర్చుంటే కొంగు. ప్రయాణానికి సిద్ధంగా ఉండండి పొద్దెక్కిపోతోంది" అని లేచి వెళ్లేడు

వీధిలో పడగానే రెండు నోట్లు పక్కజేబులోనూ, మూడు పైజేబులోనూ పెట్టి నడకసాగించేడు హెడ్మాష్టరు యింటి వైపు.

"వాడేం చెప్పినా మన మంచికే చెప్పేడండీ. మీ రనవసరంగా విసుక్కున్నారు" భర్తమీద తీర్పు చెబుతూ అంది కామేశ్వరమ్మ.

"నీ తమ్ముణ్ణి నేనేమీఁ అనలేదే నువ్వెందుకు ఊరికేఅలా ఆవరాసుకుపోతున్నావ్?" అన్నాడు జగన్నాథరావు నవ్వుతూ.

కామేశ్వరమ్మ తెచ్చికోలు కోపంతో "నే నెప్పుడూ ఆవరాసుకుపోతూనే ఉంటానుగాని, మీలాగ ఇంకోళ్లకి రాయనుగదా, వేగిరం స్నానానికి లేవండి. రైలు మనకోసం ఆగదు" అని ఒక గొప్ప సత్యాన్ని భర్తకి గుర్తుచేసి, రాజమణి గదిలోకి వెళ్లింది.

మంచంమీద కళ్లు తుడుచుకుంటూ కూర్చున్న కూతుర్ని చూసి తెల్లబోయింది తల్లి. తల్లినిచూసి సిగ్గుపడింది రాజమణి.

'అదేవిఁటే?' అంది కామేశ్వరమ్మ మంచంమీద చతికిలబడి.

'ఏవీఁ లేదు' రాజమణి ముక్తసరిగా పలికింది.

'ము రెంగుకేడుస్తున్నావ్?'

'ఎందుకూ లేదు.'

'మేష్టరుగారేవేఁనా అన్నారా?'

'ఊహూఁ ఆయ నోర్లి లోకానుభవం లేని మనిషి. తగనిసిగ్గు. తలెత్తి మాటేనా ఆడలేరు'

'మరి?'

'ఆయన్ని మనం అనవసరంగా బాధపెట్టేవఁమ్మా.'

'ఓసి నీ యిల్లు బంగారంగానూ' అంటూ కామేశ్వరమ్మ గడ్డం నొక్కుకుంది 'దిరికేనా? అసలలాంటి మనుష్యుల్ని బహాళ్లు బాధపెట్టక్కర్లేదే పిచ్చిదానా వాళ్ళంతటవాళ్ళే బాధపడుతూంటారు మనవేం లంచం పుచ్చుకుని దొంగపని చెయ్యమన్నావాఁ? "పిల్ల తెలివైనదేను. ఇగుగో ఇలాంటి ఆటంకం రాబట్టిగాని లేకపోతే నిక్షేపంలా ఫస్టుగా పేసయ్యేది" అని మీనాన్న చెప్ప లేదూనా'

'అక్కడే వచ్చిందే చిక్కు, ఆయ' నమ్మలేరు. నన్నొట్టి చుద్దుకింద కట్టేసేరూ? తన తెలివితేటలని గుర్తించని మేష్టరు తెలివితక్కువతనానికి చింతిస్తూ చెప్పింది రాజమణి

'అదాయన తప్పుకాదే రాజా, తన దగ్గరకి మార్కులకోసం వచ్చేవాళ్ళంతా ఒంటరే అని ప్రతీ మేష్టరూ అనుకుంటాడు అనంగాపుంచు' అని మట్టా చూసి గొంతు తగ్గించి, 'నీ పరీక్ష తప్పకుండా పేసవుతుందే మావయ్య నీ హెడ్మాస్టరు దగ్గరకి ఏభై రూపాయలు పట్టుకెళ్లేడు. మీ నాన్నకి అంటే ఏ వ్యవహారం చేతగాదుగాని వాడు మాత్రం ఇలాంటివాట్లో గట్టివాడు,' అం




కేశ సంపదకు

రీటా కురుళ్ళకు బలమునిచ్చి నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్ తల వెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరు కూడ నేటినుండియే రీటా వాడుడు

రీటా
హెయిర్ టానిక్



పండిత డి.గోపాలాచార్యులవారి

అరుణ
గర్భాశయ రోగనివారిణి

ఆయుర్వేదాశ్రమం,
(ప్రైవేటు) లిమిటెడ్, మద్రాసు-17.

ఇంత సంతోషకరమైన వార్త విన్నప్పటికి రాజమణి ముఖకవళికలు మారలేదు. అది చూసి కూతురి మేనమామనీ తండ్రినీ సరిపోల్చుదాం అనుకున్న తల్లి అంతటితో ఆ ప్రయత్నం విరమించింది. లేస్తూ 'ఊఁ మరి యిలా కూర్చుంటే ఎలా కుదురుతుంది. లే. రైలు వేళవుతూంది' అని ఒక హెచ్చరిక మాత్రం చేసి గది విడిచింది.

జగన్నాథరావుయొక్క ఈ సకుటుంబ ప్రయాణం శేషగిరియింటికి. శేషగిరిది విశాఖపట్నం. ప్రతీ వేసవి సెలవులకీ అతను విజయనగరం వచ్చి అక్కా, బావా, పిల్లల్నీ తన యింటికాహ్వానిస్తుంటాడు. దీనికసలు కారణం బావకుటుంబం విజయనగరం ఎండలకి తట్టుకోలేరనే భయం కాదు జగన్నాథరావు డబ్బుతోనే (ఆయనకి తెలియకుండా) ఆ నెల్లాళ్ళపాటు తనసంసారం కూడ సుఖంగా బతకాలనే ఆశ. దానికి అక్కయ్య మద్దత్తు ఉండనే ఉంటుంది ఆడపిల్ల పుట్టింటినుంచి ఆశించనూ గలదు. భర్త సాధుస్వభావి, నాలుగురాళ్లుసంపాదించగలవాడూ అయితే పుట్టింటి వారికే పెడుతుంది.

* * *

రామకృష్ణ స్వగ్రామం వచ్చేడు. కాని యిక్కడ కూడా అతను ఆశించిన ప్రశాంతత దొరకలేదు తల్లి, తండ్రీ చూపే అతి వాత్సల్యం, పల్లీయుల అనవసర ప్రసంగాలూ అతనికి వెగటుగా తోచేయి. మునుపు కాలేజీ సెలవులలో అనేకసార్లు ఇంటికి వచ్చేడు. కాని యెప్పుడూ ఇలా అనిపించలేదు. పైగా వీటన్నిటికీ యెంతో మురిసిపోయేవాడు. అయితే పుస్తకాలూ, ఊహాగానమే ప్రధానంగా గల నాటి కాలేజివిద్యార్థికీ, వాస్తవ పరిస్థితులని ఎదుర్కొంటూ, లోకానుభవం కొంత సంపాదించి తన నిజమైన విలువని గుర్తించగలిగిన నేటి బడిపంతులు రామకృష్ణకీ పోలికే లేదు. అతనిలో కలిగిన పరివర్తన వల్లే వీరిచ్చే గౌరవాదరాలు అతనికి రుచించలేదు.

దానికితోడు అతని పెళ్ళిప్రసక్తి ఒకటి వచ్చింది. పిల్లలక్ష్మిలాగ ఉంటుంది. లక్ష్మి పుత్రుడి పుత్రిక పిల్లతండ్రి రామకృష్ణతండ్రి కలసి కట్నకానుకలన్నీ ఖాయపర్చుకున్నారు. రామకృష్ణ పెళ్ళిచూపులకి వెళ్ళడమేతరవాయి. కాని రామకృష్ణకి ఇప్పట్లో పెళ్లి అంటే యిష్టం లేదు. పుస్తె కట్టడం అంటే కట్టినవాడి కాళ్లకి బంధం వేసుగోడం అన్నమాట; మనీపర్సుని చొక్కాజేబులోంచి చీరమడతల్లోకి బదిలీ చెయ్యడం అన్నమాట—అని అతని ఉద్దేశం.

కాని అతని ఉద్దేశప్రకారం ఎప్పుడు జరిగింది గనుక? ఇష్టంలేని మేష్టరీలో తల్లి బలవంతంవల్ల చేరక తప్పలేదు. పెళ్ళి తనకి ఇష్టం లేకపోయినా గొప్పయింటి వారు పిల్లనిస్తామనడం వలన ఈ సారి తండ్రిబలవంతంమీద చేసుకుతీరాలి. ఇంతనుండి అధికారానికి లోబడినా రానినష్టం మరొక్క ఆడదాని అధికారానికి లోబడితే వస్తుందా? పై సంవత్సరం తన యింటికి మార్కులకోసం వచ్చేవారికి తన సతీమణే 'ఆయన యింట్లోలేర'ని చెప్పి పంపిస్తూంటుంది! ఇదీ అసలు లాభం! అందుచేత పెళ్లి చేసుకోవాలనే నిశ్చయించుకున్నాడు రామకృష్ణ. కాని పెళ్లిచూపులకి పేపర్లొచ్చివచ్చేక చూస్తానని మాటయిచ్చి విజయనగరం బయలుదేరేడు.

సమాధానపత్రాలు నాక్కులకి అందజేసేడు. ఫలితాలు వచ్చేవరకూ ఉన్నాడు.

ఆ వేళ అతనికి కలిగిన ఆశ్చర్యం, ప్రపంచంమీద కలిగిన అసహ్యం బహుశా అతని జీవితంలో మరెప్పుడూ కలిగి ఉండవు. తను లెక్కల్లో సున్నపెట్టిన ఎమ్. రాజమణి పాసయింది. ఇది ఎలా సంభవించింది? తను కాదనగానే ఆయన హెడ్‌మాస్టర్ కాళ్లు పట్టుగుని ఉండాలి. హెడ్‌మాస్టరు గడ్డి తిన్నాడు; జేబునింపుకున్నాడు; విద్యార్థిని తండ్రికి హామీ యిచ్చేడు!

ఉద్రేకంలో కామన్‌రూమ్‌లో కూర్చుని రాజీనామా గీకి పారేసేడు రామకృష్ణ. అది చేతబట్టుకుని హెడ్‌మాస్టరు గదిలోనికి తుపాకిగుండులాగ దూసుకుపోయేడు. ఏదో వ్రాసుకుంటున్న హెడ్‌మాస్టర్ ఈ అనుకోని సుడిగాలికి ఉలికిపడి తలెత్తిచూసేడు.

రామకృష్ణ తనకిందివాడిని ప్రశ్నించినట్టు సూటిగా అడిగేడు — 'లెక్కలలో సున్న వచ్చిన ఎమ్. రాజమణి (ఫిఫ్త్‌ఫారం) ఎలాగ పాసయింది?'

హెడ్‌మాస్టర్ శాంతంగా మార్కులపట్టీ తీసి అతకి ముందుంచుతూ, 'ఆమెకి మిగతా అన్నిటిలోనూ మంచి మార్కులువచ్చేయి' అని ఇంగ్లీషులో అన్నాడు.

రామకృష్ణ మార్కులపట్టీని గమనించక ఇంగ్లీషులోనే బదులు పలికేడు: 'అది నాకనవసరం నా పేపర్లో ఆమెకి బండిసున్న వచ్చింది.'

హెడ్‌మాస్టరు ఒక విషపునవ్వు విసిరేడు 'అని మీరు నిరూపించలేరు.'

రామకృష్ణ కోపంతో వణికిపోయేడు. 'నీచుల నీచపుపనులని బట్టబయలు చెయ్యడమే నాపనికాదు. నే నేవీ నిరూపించదల్చుకోలేదు.' అంటూ రాజీనామా కాగితాన్ని టేబుల్ మీదుంచి వెళ్లిపోనుద్యుక్తుడయాగు

'మేస్టారూ' మృదువుగా పిలిచేడు హెడ్‌మాస్టర్.

వెనుదిరిగేడు రామకృష్ణ.

'ఇలా కూర్చోండి'

కుర్చీలో రామకృష్ణ కూర్చున్నాక కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా గడిచిపోయేయి.

తర్వాత శాంతంగా అన్నాడు హెడ్‌మాస్టరు: 'రామకృష్ణగారూ! మీరు వయస్సులో చిన్నవారు. లోకానుభవంతక్కువ. ఒక్కమాట వినండి ఈ రోజులలో నిస్వార్థంగా ఉండడమే నానాఅవస్థలనీ కొని తెచ్చుకోడంలాంటిది. కాని దానికంటెబాధ స్వార్థపరుల్ని అసహ్యించుకోవడం. ఎందుచేతంటే వాళ్లని క్షమించలేనివాడు ఈ మొత్తం ప్రపంచాన్నే అసహ్యించుకోవాలి. గత్యంతరం లేదు—'

రామకృష్ణ ఆవేశంగా 'కాదు హెడ్‌మాస్టరుగారూ, కాదు ప్రతివాడూ తన మానవత్వాన్ని మీలాగే బుట్టకోణంలో పెట్టేడనుకోకండి ఇంకా ఈ ప్రపంచంలో నీతి నియమాలంటూ ఉండబట్టే ఈ గ్రహం మీద ప్రాణికోటి ఇంకా నాశనం కాలేదు.' అన్నాడు.

హెడ్‌మాస్టరు శాంతంగా అన్నాడు: 'మీరు చెప్పినది కాదనను. కాని స్వార్థాన్ని వదులుకుని గాని, స్వార్థపరుల్ని అసహ్యించుకుని గాని బ్రతకడం కష్టసాధ్యం.'

'కష్టసాధ్యమైనంతమాత్రాన ఆ పనిని చెయ్యగల వాళ్లు ఉండరని అనుకోకండి'


## అతిమూత్రవ్యాధి నెమ్మదించును

మూత్రంలో చక్కెరపోవటం అతిమూత్రవ్యాధి (DIABETES) అంటారు ఇది ఎంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు ఆరోజుకారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి ఎక్కువగా దాహం, ఆకలి, తరచుగా చక్కెరతోగాని, లేక చక్కెరలేకుండగాని మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి వీనస్ ఫారమ్ అనేక సంవత్సరముల పరిశోధనల ఫలితంగా తయారు కాబడినది దీన్ని వాడటంవల్ల వేనకు వేల మందిమృత్యుముఖమునుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవలేక మూడవ రోజునుండేమూత్రంలో చక్కెర తగ్గించి అత్యధిక మూత్రంకూడా నివారిస్తుంది మూడురోజుల తర్వాత మీకు బాగా తేలిక ఇస్తుంది దీనికి పత్యంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. వివరములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి ఉచితంగా పంపెదము

60 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు.

ప్యాకింగు పోస్టేజి ఉచితము

Venus Research Laboratory(A,P.W)
P O Box No 587 Calcutta

# ★ లోకానుభవం ★

‘మేస్టారూ, నేనూ మీ వయస్సులోనే మేస్టరుగా చేరేను. అప్పటి నా ఆశయం చెప్తే మీరు బహుశా నమ్మరు లంచాలు పుచ్చుకో కూడదనీ, విద్యార్థులకి ఆదర్శప్రాయమైన వాణ్ణి కావాలనీ అప్పటి నా దృఢనిశ్చయం కాని యీ వేళ ఏ సామాన్యమైన మేస్టరూ అంగీకరించని ముప్ఫయిరూపాయిలకి కక్కుర్తిపడి రాజమణిని ప్రమోట్ చేసే స్థితికి దిగజారేనంటే జీవితంలో ఎన్ని కష్టాలు అనుభవించేనో, ఇప్పుడూ అనుభవిస్తున్నానో ఊహించండి హెడ్ మాస్టరునే అయినా నా పిల్లలకి రోజూ కడుపునిండా కూరా అన్నం అయినా దొరకదు. ఇవుగో—’ జేబులోంచి మూడు పదిరూపాయలనోట్లుతీసి ఒక్కొక్కనూటే మరింత ఉద్రేకంతో పలుకుతూ అన్నాడు ‘తన మేనకోడలిని పాసు చెయ్యవలసిందంటూ రాజమణి మేనమామ యిచ్చిన లంచం. హెడ్ మాస్టరు పట్టినలంచం ముష్టి ముప్ఫయ్ రూపాయలు! మన జీవితపు పరీక్షాఫలితాలు వార్ధక్యములోగాని తెలీవు మేస్టారూ!’

రామకృష్ణ దిగ్గున లేచేడు. ‘నా జీవితం నన్ను చేసే పరీక్షలలో నేను తప్పకూడదని దేవుడిని ప్రార్థిస్తున్నాను. నా నిశ్చయం వినండి. నాకూ భార్యాపిల్లలుంటారుగదా. పాలు లేని తల్లీ, పోతపాలు కొనడానికి డబ్బు లేని తండ్రీ చెరోపక్కగా ఉండగా ఆకలితో కిరకిరలాడుతూ, గుక్కవిడవక ఏడ్చి ఏడ్చి ఇక ఏడవడానికి శక్తిలేనప్పుడు గుక్కెడు ప్రాణాన్నీ వదిలేసే నా పసికందుని చూస్తూ నిలబడవలసివచ్చినప్పుడైనా దాని ప్రాణాన్ని నిలిపేందుకు నీచపుదారి మాత్రం తొక్కను’ అని పనికి ఎంత వేగంగా వచ్చేడో అంతవేగంగానూ బైటికి వెళ్ళిపోయేడు.

పంకాగాలికి రామకృష్ణ రాజీనామా కాగితం రెపరెపలాడుతూ హెడ్ మాస్టర్ని వెక్కిరిస్తున్నట్టుంది.


* * *


మే 18 వ తేదీ. ఇవాళ పొద్దుటినుంచి చేస్తున్నా శేషగిరి యింటి అలంకరణా, రాజమణి వొంటి అలంకరణా తెములకుండా ఉన్నాయి.

వరుడూ, తండ్రీ యీవేళ రాజమణిని చూసుకుందుకు వస్తారు

శేషగిరి యిల్లు సామాన్యమైనది. దానిని జగన్నాధరావు అభిరుచి ప్రకారం అలంకరించాలంటే ఎన్నో కొనాలి; ఎన్నో ఎరువు తేవాలి; ఎంతో శ్రమపడాలి. సావిడిలో ఒక గుండ్రని బల్లా దానిచుట్టూ ఆరు ఎరువు కుర్చీలు అమర్చబడ్డాయి టేబులు పాతదైనా, అప్పుడే కొన్న ఎర్రగళ్ళ గుడ్డతోనూ, ఫ్లవర్ వేజుతోనూ దానికొక కొత్తదనం వచ్చింది. గోడలకి అనేక ప్రకృతి దృశ్యాల చిత్రపటాలు తగిలించేరు. నేలమీద పూర్తిగా చదురుచాప, దానిమీద తివాసీ ఒకటి పరచబడ్డాయి ద్వారాలకి చక్కని తెరలు వచ్చేయి. ఇంత శ్రమపడ్డాక ఆ సావిడికి మాత్రం ఒకరూపం వచ్చింది. కాని జగ


వాటర్ ప్రూఫ్, సెల్ఫ్-వైండింగ్ మరియు
డయలుమీద తారీఖును చూపే వాచీలు




ట్యూడర్
జినీవా, స్విట్జర్లండ్‌లో
తయారైన ప్రసిద్ధిగాంచిన
వాచీలు

దక్షిణ భారతదేశమునకు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు
పి. ఆర్. అండ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మౌంట్ రోడ్, మద్రాసు

ట్యూడర్ ప్రిన్స్ ఆయిస్టర్ డేట్ మరియు ప్రిన్సెస్ ఆయిస్టర్ డేట్ వాచీలు అందమైన ఆకారము కలిగి కచ్చితమైన టైమును చూపును వీవి యంత్రములు నీరు, దుమ్ము, మలినము మరియు చూనెలు ఎన్నటికీ తగలకుండా సురక్షితము చేయబడినవి రోలెక్స్ వారిచే పేటెంటు చేయబడిన షాక్‌ప్రూఫ్ మెకానిజమును కలిగిన యీ వాచీలు వాటంతట అవే కీ యిచ్చుకొనును మరియు డయలుమీద తారీఖును సరిగా చూపును. అవి ప్రతి రాత్రి తారీఖును మార్చుకొంటూ ఉంటాయి.

రోలెక్స్ వాచ్ కంపెనీ (ఈస్టరన్) ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి

అవి రోలెక్స్ తయారులు
కచ్చితముగా టైము చూపే
వాచీలను తయారుచేయుటలో
రోలెక్స్‌వారు సంపాదించిన అక్షర
శతాబ్దపు హస్త కౌశలము
ట్యూడర్ వాచీలలో తెలుస్తూనే
వుంది మా అన్ని రకముల
ట్యూడర్ వాచీలను చూచుటకు
దయచేయండి మీరు రాలేనిచో
చిత్రములతోకూడిన మా చిన్న
పుస్తకము కావాలని వ్రాయండి.

న్నాధరావుకి తృప్తికరంగా లేదు.

రాజమణిని ముస్తాబు చెయ్యడం మరింత చిక్కుగా ఉంది. విమలమ్మ (శేషగిరి భార్య) పడుచుది. ఆవిడకీ, కామేశ్వరమ్మకీ వధువు ముస్తాబుకి సంబంధించిన ఏ విషయం లోనూ ఏకాభిప్రాయం కుదరదు. ఒకవేళ ఖర్మం చాలక కుదిరినా అది వధువు అనంగీకారంతో విఫలమై ఊరుకుంటుంది. ఉదాహరణకి గట్టిగా జడవేసి ఊలుకట్టాలంటుంది పూర్వకాలపు కామేశ్వరమ్మ. కాదు, కొంచెం వదులుగా వేసి చివర రిబ్బను వేస్తే బాగుంటుందని విమలమ్మ సూచన. రాజమణి అత్తతో సగంవరకూమాత్రమే ఏకీభవిస్తుంది జడ చివర కుచ్చుగా వదిలెయ్యడమే వేషమని ఆమె తుది నిర్ణయం చేస్తుంది. ఇలాగే ప్రతీతీర్మానం, వయస్సులోనూ, అభిరుచులలోనూ సామ్యంలేని ముగ్గురు స్త్రీల ఆమోదాన్ని పొందవలసి రావడంచేత రాజమణి ముస్తాబయేటప్పటికి మూడుఝాముల వేళయింది.

జగన్నాధరావు ఆదరబాదరా కాఫీయింత నోట్లో పోసుగుని జరీకండువా వేసుగుని కారులో రైలుస్టేషన్‌కి బయలుదేరేడు.

కాని ఆయన స్టేషను చేరుకునే టప్పటికే రైలు వచ్చేసింది. తొందరగా సేషనులోనికి పరుగెత్తేడు. పుస్తకాల దుకాణందగ్గర రామకృష్ణ కనిపించేడు. అతనూ జగన్నాధరావుని చూసేక ఇక పలకరించక తప్పదనుకుంటూ 'ఏం మేస్టారూ, మీ రెప్పుడు రావడం?' అన్నాడు.

'ఈ రైల్లోనేనండి. మీరేం ఇక్కడున్నారు.' అడిగేడు రామకృష్ణ.

'మా అత్తవారి దీవూరేనండి.'

'ఓహో, విజయనగరం వెళ్ళిపోతున్నారా?'

'లేదండి.'

'ఎవర్నైనా దిగబెట్టడానికి వొచ్చేరు కాబోలు.'

'కాదండి'

జగన్నాధరావు తొందరపడుతున్నట్టు గ్రహించి నవ్వుకున్నాడు రామకృష్ణ. 'మీ తాలూకు ఎవరేనా వొస్తున్నారా?'

'అవునండీ. మళ్ళీ కలుస్తాను.' అంటూ జగన్నాధరావు గుంపులో కలిసిపోయేడు.

'ఇలారండి జగన్నాధరావుగారూ ఇలా' అని కేక వేసేడు ప్లాట్‌ఫారం మీదున్న ఒక పెద్దమనిషి.

'ఓహో జోగారావుగారూ, మీ అబ్బాయేరి?' అని అతన్ని సమీపించేడు జగన్నాధరావు.

'అలా పుస్తకాలకొట్టు కెళ్ళేడు. క్షేమవాఁ?' అన్నాడు జోగారావు.

'మీదయవల్ల'

'ఏమండోయ్ జగన్నాధరావు గారూ, మీరు మా నాన్నగారిని ఎరుగుదురా ఏమిటి?' అంటూ చేతిలో పత్రికతో అక్కడికి వచ్చేడు రామకృష్ణ.

'ఈయన మీ నాన్నగారా?' అని ఆశ్చర్యపోయాడు జగన్నాధరావు

జోగారావు కూడా సాశ్చర్యంగా 'మీకు మావాడు తెలుసునేమిటి? చెప్పేరు కాదేం' అన్నాడు.

'ఈయన నీకెలా తెలుసు నాన్నా?'

'పెళ్ళికూతురి తండ్రీయనేరా!'

'ఆఁ!' అంటూ రామకృష్ణ రాజమణికి తను వేసిన మార్కులాగ తయారుచేసేడు నోటిని.

'పదండి. కారులో మాటాడుకోవచ్చు.'

ఘుగ్గురూ కారెక్కేరు. అనేక విషయాలు మాటాడుకున్నారు. జగన్నాధరావు తన కూతురికి ఒక్క లెక్కలలో తప్ప మిగతవాటిల్లో అరవైలు దాటుతాయని చెప్పేడు. అమ్మాయికి లెక్కలు కూడా బాగానే వచ్చును. కాని ఆ పేపరు నాడు ఆమెకి పవిరీతమైన చెవిపోటువచ్చింది. తన కూతురికి కుట్టూ, అల్లిక మొదలైన వాటితోబాటు వంటకూడా చక్కగా వచ్చును. ప్రత్యేకంగా సంగీతంలో ప్రవేశం లేనప్పటికీ సినీమా పాటలు శ్రావ్యంగానే పాడగలదు ... ఇలా ఆమె యోగ్యతలన్నీ ఇదివరకే జోగారావు దగ్గిర తను ఏకరువు పెట్టినప్పటికీ, ఇప్పుడూ అతన్ని సంబోధించే చెప్తున్నప్పటికీ ఉద్దేశం మాత్రం రామకృష్ణ వినాలని అభిగ్రహించే కాబోలు ముసలాయన హాయిగా వెనక్కి చేరబడి కునికిపాట్లు పడుతున్నాడు!

కాఫీ ఫలహారాలయేయి. శేషగిరితో సహా అంతా కుర్చీలలో కూర్చునివున్నారు. ఈ యింట్లో పొద్దుట్నుంచి ముఖం ముడుచుకుని కూర్చున్నది ఒక్క శేషగిరే. అతను మొదట్నుంచి ఈ సంబంధం యిష్టంలేదనే పోరుతున్నాడు. వరుడికి అస్తిపాస్తులు ఏమీ లేవు. ఉద్యోగం మాద్దామా అంటే వందరాళ్ళు వచ్చే మేస్టరీ. కాని జగన్నాధరావు వరుడు రూపగుణాలు గలవాడని వినికిడి; అదే ముఖ్యమని బావమరదినోరు మూసేడు. ఇప్పుడు కూడా శేషగిరి మూతిముడుచుకునే కూర్చున్నాడు.

(34-వ పేజీచూడండి)

ఆ ఏనుగుగజ్జి
తలమీది చర్మవ్యాధి
లేకచిడుమును
జామ్-బక్‌తో నివారించండి

Zam-Buk

జామ్-బక్ చర్మవ్యాధుల నివారణకు ప్రపంచంలో సర్వోత్కృష్టమైన మలామా. జామ్-బక్ ఒరుపుడు పుండ్లను మాన్పుతుంది; తీటను పోగొడుతుంది. జామ్-బక్ చర్మంలోనికి ఇంకి, వ్యాధిగ్రస్తమైన చర్మం పొరలను పరిశుద్ధమొనర్చి, చర్మానికి తిరిగి సత్వరం సౌందర్యం, ఆరోగ్యం చేకూర్చుతుంది విషపుపుండ్లు, వ్రణాలు, వాపుల నివారణకు, క్రిమి కాటు విషాన్ని హరించుటకు, ఒరిసి, అలసి, పుండుపడిన పాదాల బాధోపశమనానికి, బాధానివారణకు కూడా జామ్-బక్ అద్భుతంగా పనిచేస్తుంది.
జామ్-బక్‌లో అమూల్యమైన ఇతర ఔషధవస్తువులతోపాటు, బాధానివారణశక్తి, క్రొత్తచర్మాన్ని పుట్టించేశక్తి, ఇంకా ఇతర సుగుణాలుగల క్లోరోఫిల్ కూడా చేరివున్నది.
జంతువులకొప్పే చేరలేదని హామీ కలది.
జామ్-బక్ మీదగ్గర ఉంటే ఎప్పటికీ మేలే.
మందుల షాపులు అందరివద్ద లభిస్తుంది.
FTZ-33 TEL
హోల్ ఏజెంట్లు: బాటా & కో, 86, తైసప్ప నాయక్ వీధి, మద్రాసు-1.

# ★ లోకానుభవం ★

(27-వ పేజీ తరువాయి)

ఇంతలో కామేశ్వరమ్మ కూతుర్ని ముందుంచుకుని వచ్చి ఆమెని తివాసీమీద కూర్చోబెట్టింది. రామకృష్ణని చూస్తూనే తెల్లబోయింది రాజమణి ఆ అప్సరసని చూడగానే కళ్లు చెదిరేయి రామకృష్ణకి.

పాటపాడమంది కామేశ్వరమ్మ ఆ క్రింతం రోజే విడుదలయిన సినీమాలో నాయిక పాడినపాట సినిమా పాటల పుస్తకం ముందుపెట్టుకుని పాడింది రాజమణి 'అమ్మాయిని ఒకసారి నడిపించండి' అన్నాడు జోగారావు. హంసయానని నిరూపించుకుంది అమ్మాయి. ఇలాగే జరగవలసిన తంతు జరుగుతోంది. ప్రశ్నోత్తరాలు జరుగుతున్నాయి. అదంతా నే వ్రాసేనంటే మన పెళ్లిచూపుల విధానాన్ని హేళన చెయ్యడం రచయిత ఉద్దేశం అని మీరు అపోహపడవచ్చు

జోగారావు అన్నాడు. 'నువ్వు ఫిఫ్త్ ఫారం ఫసుగా పేసయేవని తెలిసి చాలా సంతోషించేనమ్మాయ్.'

'ఎనభైరూపాయలకీ నేను లొంగలేను. ముప్ఫయ్‌తోనే ఆ హెడ్మాష్టరుని చేజిక్కించుకున్నారు. ఇక పేసవడం ఒక లెఖ్ఖా?' అని రామకృష్ణ సహించలేక అనేసేడు.

అంతా ఆశ్చర్యపోయారు.

'అబద్ధం. ముప్ఫయ్ కాదు ఏభై!' అని గబుక్కున శేషగిరి అన్నాడు; వెంటనే నాలిక కరచుకొన్నాడు.

జోగారావూ, జగన్నాధరావూ అయోమయంగా పరస్పరం చూసుకున్నారు. తర్వాత జగన్నాధరావు వరసగా శేషగిరి వైపూ భార్యవైపూ కోపంగా చూశాడు నిప్పులు కురుస్తున్న భర్త కళ్లని చూసి కామేశ్వరమ్మ తను తమ్ముడి చేతికి 50 రూపాయలిచ్చి హెడ్మాష్టరు దగ్గరికి పంపినట్టు ఒప్పుకున్నది.

రాజమణి తల సిగ్గుతో కుంగిపోతుంది.

'భేష్ అంటే లంచం పట్టుకెళ్ళవంగుకు ఆయన తీసుకున్న లంచం ఇరవై రూపాయలన్నమాట. బాగుంది జగన్నాధరావుగారూ బాగుంది. హెడ్మేష్టరుకంటె మీ బావమరిదే ఘనుడు. ఒకరు మూడోకంటికి వాడికి తెలియకుండా లంచం పడితే, ఇంకొకరు రెండోకంటి వాడికే తెలీకుండా పట్టేరు. 'అతనికంటె ఘనుడు ఆదంట మల్లన్న.' అన్నాడు రామకృష్ణ—నవ్వుతూ.

కామేశ్వరమ్మా, శేషగిరులు కోపంతోనూ, రాజమణి సిగ్గుతోనూ పగం దచ్చిపోయేరు.

'వెరీగుడ్ మాష్టారూ, మీకి నాన్న కూడా ఒక్క లోకానుభవం మాత్రం లేదనుకున్నాను. ఇప్పుడా సంశయం తీరిపోయింది' అని పకపక నిష్కల్మషంగా నవ్వేడు జగన్నాధరావు

కామేశ్వరమ్మా శేషగిరులు బుసకొట్టి మాయమైనారు

రామకృష్ణ రాజమణిని చూపించి నవ్వుతూ తండ్రితో 'నాన్నారూ, ఇప్పుడు మనం వీరిని యిబ్బంది పెట్టడం మంచిది కాదు. ఇంటికి వెళ్ళిపోదాం పదండి,' అన్నాడు

అతన్ని క్రీగంట కనిపెటిన రాజమణి ముసిముసి నవ్వులు నవ్వుతూ ఇంట్లోకి వెళ్ళిపోయింది. జగన్నాధరావు నవ్వేడు. తను నవ్వకపోతే బాగుండదని జోగారావు నవ్వేడు—ఇకమీ బోనపడక పోయినా.

రాజమణి తిరిగివచ్చి టేబుల్ మీనో కవరుంచి 'దీనిని తిరిగి తీసుకోండి' అని రామకృష్ణతో పలికి లోపలికి వెళ్ళిపోయింది.

రామకృష్ణ బరువైన ఆకవరుని ఆతృతగా ఎత్తి లోపలి కాగితాలని తీసేడు. ఏముంది? తను సున్న చుట్టిన రాజమణి లెక్కల పేపరు! ★


RATNAM'S 'N' OIL

సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము లనుభవించగలరు 1 సీసా రూ. 11-4-0.

ఎడ్వాన్సుతో జాబు వ్రాయండి.

డాక్టర్. రత్నం సన్స్,

మలకపేట బిల్డింగ్స్, హైదరాబాదు - 2

నమ్మకమైన నంజనగూడు

బాలురకు నిత్యావశ్యకములు

కాస్మస్ — కస్తూరిమాత్రలు

జంజప్ — జీర్ణవృద్ధికి, పిత్తశాంతికి

కర్జస్ — గోరోజనమాత్రలు

జ్వరేగ్ — సకల జ్వరములకు

బాలక్స్ — విరేచనమాత్రలు

కాలరెక్స్ — కలరా, అజీర్ణభేదులకు

తదితర మందులకై మాకు వ్రాయండి

నంజనగూడు-పళ్లపొడి

బ్రాంచీలు: హైదరాబాదు & విజయవాడ.






ఎస్ట్రెలా బేటరీస్ లిమిటెడ్,

బొంబాయి—మద్రాస్—ఢిల్లీ—నాగపూర్—కలకత్తా—కానపూర

NAS-56 E2